www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం 05.03.2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రెజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రెయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003

# రీజనబుల్ టైమ్ అంటే?

2లో



## పదవికాలం ముగిసే వరకా?




- 22లోపు సమాధానం చెప్పండి..
- బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీం నోటీసులు
- తెలంగాణ ప్రభుత్వానికి, అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి కూడా
- తదుపరి విచారణ మార్చి 25కి వాయిదా

# భయానక పరిస్థితి

- టన్నెల్‌లో పరిస్థితులను సమీక్షించిన ఫైర్ డీజీ
- సాహసోపేతమైన రెస్క్యూ కొనసాగుతోంది.
- రెస్క్యూ బృందాలు అన్నీ చాలా కష్టపడుతున్నాయి




3లో

## ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం
# ఇండ్ల నిర్మించుకోవాలి

4లో



కలంజ్యోతి
బుధవారం 05.03.2025



## ఈవీఎం గోదాం పరిశీలన

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ అభిలాష

**కలంజ్యోతి, నిర్మల్ :** కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. షిఫ్టుల వారీగా భద్రతను పర్యవేక్షించాలన్నారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ను కలిసిన ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** బోటిమీదిపల్లెలోని పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధి సహకరించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. ఆలయం వద్ద లైట్ల ఏర్పాటు, తారు రోడ్డు నిర్మించాలని విన్నవించారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తారు రోడ్డు నిర్మాణ పనులు ఫారెస్ట్ శాఖ ఆధీనంలో ఉండగా జిల్లా కలెక్టర్, ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వెంటనే తారు రోడ్డు నిర్మాణానికి కావాల్సిన అనుమతులు తీసుకుని, రోడ్డు పనులు ప్రారంభించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు కంకటి ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింగం, సంఘం అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా దాచారం జెడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండంలోని దాచారంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం, పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ పాఠశాల వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పాఠశాలతో వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు ప్రతిభ కనబర్చి మంచి పేరు తెచ్చుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, శ్రీను, దావీద్, శ్రీనివాస్, ఆనంద్ కుమార్, సురేష్, సంజీవ్, శ్రవణ్, పీఎస్ హెచ్ఎం బాలగౌడ్, జీపీ సెక్రెటరీ బాలరాజ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రీజనబుల్ టైమ్ అంటే?

## పదవికాలం ముగిసే వరకా?



**కలంజ్యోతి, న్యూఢిల్లీ :** ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు, అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల కమిషన్కు, తెలంగాణ ప్రభుత్వానికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 2025 మార్చి 22 కల్లా నోటీసులకు వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అనంతరం 2025 మార్చి 25వ తేదీకి ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు విచారణ వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై మంగళవారం (మార్చి 4) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది.

**రీజనబుల్ టైమ్ అంటే వాళ్ల పదవి కాలం ముగిసే వరకా?**

ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి రీజనబుల్ టైమ్ అంటే వాళ్ల పదవి కాలం ముగిసే వరకా..? ఇలా అయితే ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి? అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పండని ప్రతివాదులను ప్రశ్నించారు. ఆపరేషన్ సక్సెస్, పేషంట్ డెడ్ అనే తీరు సరికాదని జస్టిస్ బీఆర్ గవాయి అసహనం వ్యక్తం చేశారు.

**డివిజన్ బెంచ్ లో సవాల్..**

కాగా, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీ ఫామ్పై గెలిచిన 10 ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నేతల పిటిషన్ను విచారించిన హైకోర్ట్ సింగిల్ బెంచ్.. ఆ 10 మంది ఎమ్మెల్యేలపై నిర్ణీత సమయంలోగా అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్ట్ సింగిల్ బెంచ్ తీర్పును అసెంబ్లీ సెక్రెటరీ డివిజన్ బెంచ్లో సవాల్ చేశారు.

**సుప్రీం కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్!**

ఈ పిటిషన్ను విచారించిన డివిజన్ బెంచ్.. ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తీర్పు వెలువరించింది. అయితే, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ నేతల పిటిషన్పై మంగళవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

# యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

### కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి

**కలంజ్యోతి, జగిత్యాల :** యువత చేతిలోనే ఈ దేశ భవిష్యత్తు ఉన్నదని, వారే ఈ దేశాన్ని బాగు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పేర్కొన్నారు. నేటి యువత వారి గళాన్ని వినిపించడానికి, రాజకీయంగా ఎదగడానికి సీజన్ ల వారిగా నిర్వహిస్తున్న యంగ్ ఇండియాకి బోల్ సీజన్ 5 రాష్ట్ర కాంపిటీషన్ లో భాగంగా నేడు ఇందిరా భవన్ లో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నిర్వహించారు. ఈసందర్భంగా 'నౌక్రి దో నషా నహి'... అంటూ రాష్ట్ర ఫైనల్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, ఏఐసీసీ మెంబర్ సనత్ నగర్ ఇంచార్జ్ కోట నీలిమ, సీనియర్ జర్నలిస్టు పిల్లలమర్రి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి ద్వివేది, యంగ్ ఇండియా కె బోల్ రాష్ట్ర ఇంచార్జ్ నీతూ హాజరయ్యారు. కార్యక్రమంలో జగిత్యాల నుంచి విజయ్ కుమార్ ముద్దం, బేతెల్లి



శివసాయిరెడ్డి పాల్గొన్నారు . ముద్దం విజయ్ కుమార్ లెవెల్ 2 రన్నరప్ , శివ సాయి రెడ్డి లెవల్ 1 రన్నరప్ యువజన కాంగ్రెస్ నాయకులు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమం అనంతరం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

కలంజ్యోతి 3
బుధవారం 05.03.2025 Local News



# ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

**కలంజ్యోతి, మంచిర్యాల :**
రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులతో యాసంగి వరిధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల మేరకు రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 202425 సంవత్సరానికి గానూ గ్రేడ్ -ఎ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 మద్దతు ధర నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కొనుగోళు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కొనుగోలు చేయాలని చెప్పారు. సన్నరకం ధాన్యానికి వ్యవసాయ విస్తరణాధికారి ధృవీకరణ పత్రం అందించాలని తెలిపారు. కొనుగోలు వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో 92 కొనుగోలు కేంద్రాలు, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 67 కొనుగోలు కేంద్రాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 150 కొనుగోలు కేంద్రాలు, మెప్మా ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన వారికి, సీఎంఆర్ డెలివరీ సకాలంలో చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం కేటాయింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి, చెన్నూర్ ప్రాంతాలలో వరిధాన్యం పంట కోత ఆలస్యంగా ఒకేసారిగా వచ్చే అవకాశం ఉన్నందున రవాణా ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాను కాంతయ్య, చిలువేరు వైకుంఠం, చిలువేరు శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భయానక పరిస్థితి

## డీజీ నాగిరెడ్డి

- టన్నెల్‌లో పరిస్థితులను సమీక్షించిన ఫైర్ డీజీ
- సాహసోపేతమైన రెస్క్యూ కొనసాగుతోంది.
- రెస్క్యూ బృందాలు అన్నిచాలా కష్టపడుతున్నాయి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :**
శ్రీశైలం ఎడమ కాల్వ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో జరిగిన విషాదకర ఘటన నేపథ్యంలో రెస్క్యూ ఆపరేషన్‌లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ టన్నెల్‌లో ఇటీవల నీటి ప్రవాహం కారణంగా కొందరు 8 మంది కార్మికులు చిక్కుకొని మృతిచెందడంతో ఈ ప్రమాదం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం ఫైర్ డీజీ నాగిరెడ్డి టన్నెల్‌లోకి వెళ్లి పరిస్థితులను సమీక్షించారు. టన్నెల్ లో ఉన్న భయానక పరిస్థితులను చూసిన ఆయన, రెస్క్యూ బృందాలు అత్యంత సాహసోపేతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. జీరో పాయింట్ నుంచి 12 కిలోమీటర్ల వరకు టన్నెల్ లో నీరు నిలిచిపోయిందని, డీ వాటరింగ్ ఇంకా పెద్దెత్తున చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. రెస్క్యూ బృందాలు ఎటువంటి ప్రమాదాన్నీ లెక్కచేయకుండా ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయని వివరించారు. టన్నెల్ లోని నీటిని తొలగించడంలో,




చిక్కుకుపోయిన వారిని రక్షించడంలో ఫైర్, ఎన్ఐడీఆర్ఎఫ్, ఇతర సంబంధిత బృందాలు రాత్రింబవళ్ళు కృషి చేస్తున్నాయి. అధికారులు త్వరలోనే సహాయక చర్యలు పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బద్దిపోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**కలంజ్యోతి, వేములవాడ :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలిరావడంతో క్యూ కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది.







## యూరియా అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

**కలంజ్యోతి, జగిత్యాల :** యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ సత్యప్రసాద్ హెచ్చరించారు. మెట్ పెల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రిజిస్టర్లను పరిశీలించారు. -ఈ పాస్ ద్వారా మాత్రమే రైతులకు యూరియా విక్రయించాలని సూచించారు. ఒక రైతుకు ఎన్ని యూరియా బస్తాలు ఇస్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఫర్టిలైజర్స్ ద్వారా ఎలా అమ్మకాలు జరుపుతున్నారే వివరాలు తెలుసుకున్నారు. యూరియా బస్తాలు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక రేట్లకు అమ్మకాలు చేపడితే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టాక్ ఎప్పటికప్పుడూ అందుబాటులో ఉంచుకొవాలని, పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని సూచించారు. పట్ట పాస్ బుక్ ద్వారా ఎకరాల చొప్పున యూరియా అమ్మకాలు చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట, డీఎస్ఓ, డీపీఓ మధన్ మోహన్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

**కలంజ్యోతి, నిర్మల్ :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల పోస్టర్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా నుంచి మహిళా అధికారులు ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. టీజీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పీజీ రెడ్డి మాట్లాడుతూ టీజీవో కేంద్ర సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6 తేదీ నుండి 8వ తేదీ వరకు హైదరాబాద్ లోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయ కళాశాల, దోమలగూడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ధాత్రిక రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా విభాగ బాధ్యులు గోదావరి, డాక్టర్ రాణి, కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షులు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్, ఆఫీసు సెక్రెటరీ క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలి

### జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్



**కలంజ్యోతి, జగిత్యాల :** ప్రభుత్వం నిర్దేశించిన ఇండ్ల నమూనా ప్రకారం లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ లబ్ధిదారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం ఎర్రపూర్ గ్రామం, ఎర్రపూర్ తండా, కథలాపూర్ మండల పోసానిపేట్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలను, గ్రౌండింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన నమూనా ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన వారికి మొదటి దశలో బేస్మెంట్ లేవల్ లో రూ.లక్ష, గోడల నిర్మాణం దశలో రూ.లక్ష, స్లాబ్ దశలో రూ.2 లక్షలు, ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుని కలర్ వేసిన తరువాత రూ.లక్ష ప్రభుత్వం నుంచి కేటాయించబడుతుందన్నారు. గృహ నిర్మాణ మేస్త్రీలు కార్మికులు సకాలంలో ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు సహకారం అందించాలన్నారు. గృహ నిర్మాణ ఇందిరమ్మ యాప్ లో పొందుపరిచే విషయంలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట డీపీఓ మధన్ మోహన్, డీఈ హౌసింగ్ ప్రసాద్, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్క విజయోత్సవ వేడుకలు

**కలంజ్యోతి, నిర్మల్ :** కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య 12,959 మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు చేసుకున్నారు.నిర్మల్ జిల్లా మేధావి వర్గం అయిన ఉపాధ్యాయులు తెలంగాణ దశ దిశను నిర్ణయించి విజయాన్ని అందించడం జరిగిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన తెలంగాణలో కూడా రావాలని ఆకాంక్షిస్తూ ఉపాధ్యాయులు భారతీయ జనతా పార్టీ పక్షాన నిలవడం చాలా సంతోషకరమని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని మేధావుల, ప్రజల సహకారంతో ఏర్పాటు చేయబోతుందని వారి తీర్పు ఋజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, జిల్లా మాజీ అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజేశ్వర్ రెడ్డి, మెడిసిమ్మె రాజు, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్ సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, బిసి మోర్చా జిల్లా అధ్యక్షులు నరేంద్ర చారి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొండాజి శ్రవణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు అల్లం భాస్కర్ శ్రీరామోజీ నరేష్ పాల్గొన్నారు.






## భీమదేవరపల్లిలో బీజేపీ సంబురాలు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం కోసం ఏకపక్షంగా తీర్పునిచ్చిన ఉపాధ్యాయ లోకానికి బీజేపీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షుడు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడారు. 317 జీఓకు వ్యతిరేకంగా బండి సంజయ్ నేతృత్వములో బీజేపీ మాత్రమే వీరోచితంగా పోరాడినదన్నారు. రాబోయే భవిష్యత్తులో కూడ అన్నివర్గాల సమస్య పరిష్కారం కోసం పోరాటంలో ముందుఉండేది కూడ బీజేపీయేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో దొంగల కొమురయ్య, పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, గుండెల్లి సదానందం, మ్యాకల రాజు, అంబీర్ కవిత, దొంగల వేణు, బొజ్జపురి పృథ్వీరాజ్, కంకల సదానందం, లక్కీరెడ్డి మల్లారెడ్డి, గద్ద రాజేందర్, రఘునాయకుల ప్రదీప్ రెడ్డి, సోప్పరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# అలా పిలువొద్దు..

లేడీ సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'లక్ష్మి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ఈ బ్యూటీ తన ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఆ తర్వాత ఎన్నో మంచి విజయాలు సాధించిన చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా రాణిస్తుంది. అయితే ఈ భామ రీసెంట్‌గా 'జవాన్' మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఎంతగా హిట్ అయిందో మనందరికీ తెలిసిందే. ప్రస్తుతం ఈ అమ్మడు రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' మూవీలో నటిస్తుంది. యష్‌కు అక్కగా ఈ బ్యూటీ అలరించనుంది. ఇక ఈ ముద్దుగుమ్మ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే డైరెక్టర్ విగ్నేష్ శివన్ తో ప్రేమలో పడి పెళ్లి కూడా చేసుకుంది. ఆ తర్వాత స్వరోగసి ద్వారా ఇద్దరు బాబులకు తల్లి కూడా అయింది. ప్రస్తుతం ఓ పక్కా సినిమాలు మరో పక్కా ఫ్యామిలీతో లైఫ్‌ను లీడ్ చేస్తుంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా నయనతార ఎక్స్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 'మీరు చూపే అభిమానికి కృతజ్ఞురాలిని. నా జీవితం తెరిచిన పుస్తకం. నా సక్సెస్‌లో, కష్ట సమయంలో మీరు అండగా ఉన్నారు. మీరెంతో ప్రేమతో ఇచ్చిన లేడీ సూపర్ స్టార్ బిరుదుకు నేను రుణపడి ఉంటా. కానీ నయనతార అని పిలిస్తేనే నాకు ఆనందం. లేడీ సూపర్ స్టార్ లాంటి బిరుదులు వెలకట్టలేనివి. అయితే, వాటివల్ల కంఫర్‌ట్‌గా ఉండలేని పరిస్థితి కూడా ఉంటుంది. సినిమా మనందరినీ ఐక్యంగా ఉంచుతుంది. దాన్ని ఎప్పూడూ సెలబ్రేట్ చేసుకుందాం' అని నోట్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.